# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ:  07-12-2024                                    సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ఒడిసాలో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు.
- భారతదేశపు ఆధ్యాత్మిక వారసత్వాన్ని తెలుసుకోవడానికి ప్రపంచం ఆసక్తి కనబరుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు.
- వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రస్తుతమున్న తలసరి ఆదాయాన్ని ఎనిమిది రెట్లు పెంచడానికి యువత కృషి చేయాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ పిలుపు నిచ్చారు.
- భారత్ లో ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ 2030 నాటికి 4 కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.
- క్షయవ్యాధి రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

కొత్త రైలు మార్గాలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు పారిశ్రామిక, రవాణా రంగాల అభివృద్ధికి దోహదపడతాయని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పేర్కొన్నారు. ఒడిసాలోని ఈరోజు పలు అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు 3 రైల్వే మార్గాలకు  సంబంధించిన 6 వేల 294 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ కొత్త రైలు మార్గాలు స్థానిక నివాసితులకు వివిధ ప్రయోజనాలను చేకూరుస్తాయని, అదే విధంగా వైద్య,  విద్యా సౌకర్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

బోచసన్యాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (BAPS) వాలంటీర్ల సేవలను పురస్కరించుకుని 2024 జనవరి 28న సూరత్‌లో మహంత్ స్వామి మహారాజ్ ప్రారంభించిన కార్యకర్త సువర్ణ మహోత్సవం ఈరోజుతో ముగుస్తుంది.

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గ్రాండ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఉద్దేసించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృశ్యమాధ్యమ విధానంలో ప్రసంగించారు. కొన్ని నెలల క్రితం అబుదాబిలో స్థాపించిన భగవాన్ స్వామినారాయణ్ ఆలయ కార్యక్రమానికి హాజరుకావడం నా అదృష్టమని పేర్కొన్నారు. ఆ ఆలయం గురించి ప్రపంచం మొత్తం చర్చించుకుంటుందని భారతదేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని తెలుసుకోవడానికి ప్రపంచం ఆసక్తి కనబరుస్తోందని మాట్లాడుతూ...

(వాయిస్ 37 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

భారత్ లో ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ 2030 నాటికి 4 కోట్ల ఉద్యోగాలను సృష్టించే రంగంగా మారనుందని కేంద్ర ఉపరితల రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నాగ్ పూర్ లోని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ లో 'ఎలక్ట్రిక్ వాహనాల్లో అగ్ని ప్రమాదాల నిర్వహణ' అనే అంశంపై ఈరోజు జరిగిన కార్యశాలలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 6 శాతం జమ్మూలో ఉన్నాయని, లిథియం అయాన్ బ్యాటరీల రూపంలో 60 కోట్ల ఎలక్ట్రిక్ వాహనాల్లో దీనిని వినియోగిస్తామన్నారు. దీనివల్ల లిథియం అయాన్ బ్యాటరీల ధర కూడా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు యువత తమ భాగస్వామ్యాన్ని నిర్ధారించుకోవాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ పిలుపునిచ్చారు. బీహార్ లోని మహాత్మా గాంధీ సెంట్రల్ యూనివర్శిటీ లో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... అభివృద్ధి చెందిన దేశ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రస్తుత మున్న తలసరి ఆదాయాన్ని ఎనిమిది రెట్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

(వాయిస్ 34 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగోలో ఒక నూతన వ్యాది లక్షణాలతో ఆ దేశంలో చాలా మంది అనారోగ్యం పాలవుతున్నారు. ఇంకా నిర్ధారణ కాని ఈ వ్యాధికి గల కారణాలను గుర్తించడానికి పరిశోధనలకు సహకరించడానికి ఆ దేశ వైద్య ఆరోగ్య అధికారులకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నిపుణులను నియమించింది.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

క్షయ వ్యాధి (టీబీ) రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా స్పష్టం చేశారు. హర్యాణాలోని పంచకుల నుంచి ఈ రోజు దేశవ్యాప్తంగా 100 రోజుల టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.., 2025 నాటికి దేశాన్ని క్షయ రహితంగా మార్చడంలో మైలురాయిగా నిలుస్తామన్నారు. టి బి రోగులు ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలను పొందుతున్నారని, వారికి, నెలకు వెయ్యి రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 347 జిల్లాల్లో ప్రచారం ప్రారంభించామని వెల్లడిస్తూ...

(వాయిస్ 33 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = =

కేంద్ర ఇంధనశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించారు. కృష్ణా జిల్లా పోరంకిలో ఏర్పాటు చేసిన ఉర్జావీర్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి ప్రారంభించారు. దేశంలో ఇంధన శాఖకు చాలా ప్రాముఖ్యత ఉందని, “వికసిత్ భారత్”దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపటి నుంచి రష్యాలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. మిలిటరీ సాంకేతికత అవగాహనపై భారతదేశం-రష్యా ఇంటర్-గవర్నమెంటల్ కమిషన్ 21వ సమావేశానికి రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలౌసోవ్ తో కలిసి సహ-అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. మాస్కో నగరంలో మిలిటరీ, సైనిక, పారిశ్రామిక సహకారంతో సహా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య ఉన్న బహుముఖ సంబంధాలను ఇరు నాయకులు సమీక్షిస్తారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

దేశ ప్రగతిలో దివ్యాంగులు కీలక పాత్ర పోషిస్తున్నారని లోక్ సభ సభాపతి ఓం బిర్లా పేర్కొన్నారు. గురుగ్రామ్ లో ఈరోజు జరిగిన 11వ జాతీయ దివ్యాంగుల సదస్సులో ఈరోజు ఆయన ప్రసంగించారు.. దివ్యాంగుల ప్రతిభకు సరైన వేదిక కల్పించాలని పార్లమెంటు సభ్యులను ఈ సందర్భంగా ఓం బిర్లా కోరుతూ ....

(వాయిస్ 42 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్-విల్లుపురం-సికింద్రాబాద్ ల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపనున్నామని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. 07601 నెంబరు గల సికింద్రాబాద్-విల్లుపురం ప్రత్యేక రైలు ఈ నెల 12న సికింద్రాబాద్ నుంచి రాత్రి 7 గంటల 40 నిమిషాలకు బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1 గంటా 05 నిమిషాలకు విల్లుపురం చేరుకుంటుందని.. అలాగే తిరుగు పయనంలో 07602 నెంబరుతో విల్లుపురం - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు ఈ నెల 13వ తేదీన విల్లుపురంలో సాయంత్రం 4 గంటల 05 నిమిషాలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9 గంటల 40 నిమిషాలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలియజేశారు. ఈ రైలు తిరువణ్ణామలై, కాట్పాడి, రేణిగుంట, గూడూరు, నెల్లూరు మీదుగా వెళ్లనుంది. ఈ రైళ్లకు సంబందించిన ముందస్తు రిజర్వేషన్ శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని అధికారులు తెలియజేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న 2వ టెస్టు మ్యాచ్ లో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా ఆదిపత్యం సాధించింది. ఈరోజు ఉదయం ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌ను పునః ప్రారంభించి 337 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = = = = =